


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి 5

మంగళవారం 25 మార్చి 2025

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి

శింగనమల, మార్చి 24 (అనంత ప్రభ)

శింగనమల మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొమ్మిదవ మండల మహాసభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి, జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి లు హాజ-రయ్యారు, ముందుగా రామాలయం దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం 300మందితోర్యాలీగా వెళ్లి వాసవి కళ్యాణమండపంలో మహసభ నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టి ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మితవాద మతోన్మాద కార్పొరేట్ శక్తుల విధానాలను నిరంతరం కమ్యూనిస్టులుగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనుకూల సిద్ధాంతాన్ని నరేంద్ర మోడీ మరింత ముందుకు తీసుకుపోయేందుకు పావులు కదుపుతోందని, దేశంలో ప్రాంతాల మధ్య మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు, నరేంద్ర మోడీ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా రాష్ట్రాల హక్కులను హరింప చేస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే వారిపై నక్సలైట్ అనే ముద్ర వేస్తూ ప్రజాస్వామిక విలువలను అణచివేస్తోందన్నారు. దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పెట్టేందుకు వారికి అనుకూలమైన చట్టాలను తీసుకొస్తోందని, దేశంలో వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని, రైతుల ఆశయాలను రెట్టింపు చేసా-మని అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల అప్పులు పెరిగి పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మాటలు అడియాశలై ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతున్నారని, కార్పొరేట్ శక్తులకు నరేంద్ర మోడీ ఊడిగం చేస్తున్నారని,కార్పొరేట్ శక్తుల దౌర్భాగ్య పరిస్థితుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు, మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలన్నారు. అందుకోసం నుండి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు.

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ! గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామన్న వాగ్దానాలు ఆవిరై పోయాయని, అవి కూడా స్మశానాల్లో ఊరికి దూరంగా, అణువు గాని చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మొగ్గు చూప లేదన్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తున్నా ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఏఒక్కటి కూడా అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు, మేము అధికారంలోకి రాగానే పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు స్థలం కేటాయించి ఒక్కో ఇంటికి 4 లక్షల రూపాయలు అందించి ఇసుక సిమెంటు ఇనుము ఉచితంగా పంపిణీ చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయని నిలదీశారు, సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్కటి



కూడా నెరవేర్చిన పాపాన పోలేదన్నారు, ఎన్నికల ముందు ప్రజలను నాడి పట్టుకొని, ప్రజలను మోసం చేసి వాగ్దానాలకు ప్రలోభ పెట్టి ఓట్లు దండుకొని పీఠం దక్కించుకొని సంవత్సరం పూర్తి అవుతున్నా ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని, ఇవి మోసపూరిత వాగ్దానాలు తప్ప మరొకటి కాదన్నారు, హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని హామీలు అమలు చేయకపోతే కమ్యూనిస్టులుగా మెడలు వంచైనా హామీలు అమలుకు ఉద్యమాలకు సంసిద్ధంగా ఉన్నామన్నారు,

సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు, అకాల వర్షాల వల్ల రైతులు పెట్టిన పంటలు పూర్తిగా నేలకొరిగి రైతులు లబోదిబోమంటుంటే రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం దుర్మార్గమన్నారు, రైతులు కూలీలు నిత్యం కరువుతో అల్లాడుతుంటే, వారి యోగక్షేమాలు ప్రభుత్వాలకు పాలకులకు పట్టవా? అని నిలదీశారు,

అనంతరం సిపిఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.

సిపిఐ నూతన మండల కార్యదర్శిగా మధు యాదవ్ సహాయ కార్యదర్శులుగా నేసే మధు, చికెన్ భాషా లను, కౌన్సిల్ సభ్యులుగా 31మందిని ,కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో, %ూా%ట%జిల్లా నాయకులు శ్రీనివాస్ చౌదరి రైతు సంఘం నాయకులు లలితమ్మ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, ఓబుళపతి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయన్న, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, రామ సుబ్బారెడ్డి, రూప్లో నాయక్ జయరాం నాయక్ ఆదినారాయణ సుంకన్న రామాంజనేయులు నారాయణస్వామి ప్రభాకర గంగాధర విజయ్ కమలమ్మ లక్ష్మక్క దేవమ్మ తదితరులు పాల్గొన్నారు

# చేనేత ముడి సరుకుపై జీఎస్టీ తొలగించాలి.!



అనంతపురం, మార్చి 24 (అనంత ప్రభ)

అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర అదనపు కార్యదర్శి శ్రీ రోహిత్ కంసాల్, హస్తకళల అభివృద్ధి కమిషనర్ శ్రీమతి అమృత రాజ్, చేనేత అభివృద్ధి కమిషనర్ శ్రీమతి మ. బీనా లను కలుసుకుని, రాష్ట్రంలో , చేనేత, హస్తకళ రంగాల అభివృద్ధిపై చర్చించారు.

ఈ సందర్భంగా గుంతకల్ స్పిన్నింగ్ మిల్లు పునరుద్ధరణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. 1991 నుంచి మూసివేయబడిన ఈ మిల్లును మళ్లీ ప్రారంభించేందుకు పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. ఈ మిల్లును తిరిగి ప్రారంభిస్తే స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుందని పేర్కొన్నారు.

అలాగే, టెక్స్టైల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ స్కీం కింద హిందూపురం వ్యాపార్ అపారెల్ పార్క్, తారకేశ్వర టెక్స్టైల్ పార్క్, గుంటూరు టెక్స్టైల్ పార్క్ లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి వివరాలు కోరారు. రాష్ట్రానికి కేంద్రం అందించే నిధులు త్వరగా విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమవుతుందని, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

అదే విధంగా, అమరావతిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. ధర్మవరం, మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ వంటి ప్రముఖ చేనేత కేంద్రాలు ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు రాష్ట్రంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ క్యాంపస్ లేదు. ఈ కారణంగా, అమరావతిలో ఒక ప్రత్యేక క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరారు.

తదుపరి, నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన అనేక ప్రతిపాదనలు కేంద్రానికి సమర్పించారు. ముఖ్యంగా, సంప్రదాయ చేనేతల కోసం ఆధునిక మగ్గాల ఏర్పాటు, చిన్న చేనేత క్లస్టర్ల అభివృద్ధి, అవసరమైన మౌలిక సదు-పాయాల నిర్మాణానికి కేంద్రం నుండి నిధుల కేటాయింపు కోరారు. అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేయాలని ,విలేజ్ మరియు అర్బన్ హాట్లు ను ఏర్పాటు చేసి హస్తకళలను అభివృద్ధి పరచాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని కొత్త టెక్స్టైల్ పథకాలు మంజూరు చేయాలని, ఇప్పటికే ఆమోదితమైన ప్రాజెక్టుల నిధులు త్వరగా విడుదల చేసి, పనులు వేగంగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రిత్వశాఖను కోరారు.

# ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అనంతపురం, మార్చి 24 (అనంత ప్రభ)

ఈదురుగాలులతో జిల్లాలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో ఈదురుగాలులతో అరటి, మొక్కజొన్న, దానిమ్మ, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అధికారిక సమాచారం మేరకే సుమారు రూ.35 కోట్లకు పైగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. యల్లనూరు, పుట్లూరు, పెద్దవడుగూరు, యాడికి, శింగనమల మండలాల పరిధిలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో నేలకొరగడం బాధాకరమన్నారు. ప్రాథమిక అంచనా మేరకే శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో సుమారు 1400 ఎకరాల్లో అరటి, బొప్పాయి, మామిడి పంట నష్టం జరిగిందన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే చేతికందాల్సిన పంట నేలనంటడంతో అన్నదాతల ఆవేదన అంతా ఇంతా కాదన్నారు. ఫిబ్రవరిలో అరటి టన్ను రూ.25 వేల వరకు ఉంటే ప్రస్తుతం పూర్తిగా ధరలు పడిపోయాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో పెట్టుబడులు కూడా దక్కే సూచనలు కనిపించడం లేదన్నారు. అధికార యంత్రాంగం అన్ని పంటలకు సంబంధించి సమగ్రంగా నష్టం అంచనా వేసి రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. అదేవిధంగా అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయి యల్లనూరు మండలం నీర్జంపల్లికి చెందిన అరటి రైతులు లక్ష్మినారాయణ,



వెంగప్పలు ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని, ప్రభుత్వం రైతులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో పెట్టుబడి సాయంగా రూ.20 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం.. తీరా అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది పెట్టుబడి సాయం కూడా అందించలేదన్నారు. వైసీపీ హయాంలో ఉచిత పంటల బీమా పథకం ఎంతో మంది రైతాంగాన్ని ఆదుకుందని, కానీ చంద్రబాబు ఈ పథకానికి మంగళం పాడారని గుర్తు చేశారు. ఏదిఏమైనా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం మాన-వత్వంతో వ్యవహరించాలని కోరారు.

# అక్కమాంబ తిరునాళ్లకు 2. లక్షలు. విరాళామందించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం , మార్చి 24 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఆరాధ్య దైవమైన శ్రీ అక్కమాంబ అమ్మవారు ప్రతి ఏటా తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం తర్వాత రోజున జరిగే అక్కమాంబ జాతరకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు 2 లక్షల రూపాయలు విరాళామందించారు సోమవారం పట్టణంలోని అక్కమాంబ అమ్మవారిని దర్శించుకున్న సురేంద్రబాబుకు ఆలయ కమిటీ చైర్మన్ టిడిపి నాయకులు ఆలయ మర్యాదలతో ఉరుములతో ఘన స్వాగతం పలికారు సురేంద్రబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారి జాతర కోసం సురేంద్రబాబు రెండు లక్షలు ఆలయ కమిటీకి అందించి ప్రతి ఏటా నిర్వహించేఈ అమ్మవారి జాతర ఈసారి ఘనంగా నిర్వహించాలని ఇంకా అవసరమైతే మరింత సాయం అందిస్తానని ఆలయ కమిటీకి తెలియజేశారు తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తుల ఆశయాలకు అనుగుణంగా సదుపాయాలు కల్పించాలని ఆలయ కమిటీకి సూచించి ఈ నిధులను దుర్వినియోగం జరగకుండా సద్వినియోగం



చేసుకోవాలన్నారు అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే అమలి నేని సురేంద్ర బాబుకు కాబోయే నూతన ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి కి దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు కార్యక్రమం అనంతరం జాతర సందర్భంగా ఎస్ఆర్సి సంస్థ అన్నదానం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారుఅక్కమాంబ ఆలయ దర్శనానికి వచ్చిన భక్తాదుల అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నం వడ్డించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అక్కమాంబ అమ్మవారి భక్తులు పాల్గొన్నారు

# కామ్రేడ్ వి కే వెంకటరామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరము

యాడికి, మార్చి 24 (అనంత ప్రభ)

పోరాటయోధుడు కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనతో ఉన్న అనుబంధాన్ని, స్మృతులను గుర్తుకు చేసుకుంటూ వందలాదిమంది వి కే అభిమానులు , నాయకులు, కార్యకర్తలు, సోమవారం ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో వికే ప్రదీప్ రెడ్డి స్వగృహం ఆవరణములో ఏర్పాటుచేసిన సమావేశంలో కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీకే ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 80మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు, ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, మార్పు డెవలప్మెంట్ ట్రస్టు చైర్మన్ అమర్నాథరెడ్డి, తాడపత్రి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట్రాముడు యాదవ్, తాడిపత్రి సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, గుత్తి మండల కార్యదర్శి రాందాస్ సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, సామాజిక వేత్త కుల శేఖర్ నాయుడు, మాట్లాడుతూ కామ్రేడ్ వికె వెంకటరామిరెడ్డి విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంపై ఆకర్షితులై అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ లో క్రియాశీలకంగా పని చేశారన్నారు. యాడికి మండలం వేముల పాడు గ్రామపంచాయతీ సర్పంచుగా, సింగిల్ విండో అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలోనూ, భూస్వామ్య పెత్తందారులకు, అ ప్రజాస్వామిక పాలకులకు, వ్యతిరేకంగా సాగిన




ఉద్యమాల్లో ముందు వరుసలో నిలిచారని, నిత్యం ప్రజల పక్షాన నిలబడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన ఉద్యమాలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయన్నారు. అమరజీవి కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి స్ఫూర్తితో ఆ కుటుంబం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో భాగమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, సామాజికవేత్త జూటూరు అబ్దుల్ రజాక్, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుళ్లాయి రెడ్డి, సిపిఐ నాయకులు, సర్పంచ్ సాంబశివుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్, సిపిఎం నాయకులు మామిళ్ల నారాయణస్వామి, వీకే అభిమానులు సానుభూతిపరులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత పిజేఆర్ జన్మదిన వేడుకలు..

పామిడి, మార్చి 24 (అనంత ప్రభ)

పేద ప్రజల ఆశజ్యోతి నిరంతరం సేవ చెయ్యాలని దృఢ సంకల్పంతో పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ స్థాపించి ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ అధినేత పెర-ుమాళ్ళ జీవానంద రెడ్డి 46 జన్మదిన వేడుకలను పామిడి మండలం గజరాంపల్లి గ్రామం నందు ఉన్నటువంటి గార్మెంట్ పరిశ్రమలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పెరుమాళ్ళ జీవానంద రెడ్డి చేతు ల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. సీఈఓ తిమ్మారెడ్డి,హెచ్ఆర్ పాలాక్షి రెడ్డి, రామాంజి మాట్లాడుతూ శివపార్వతుల కృపాకటాక్షాలతో నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న దృఢ సంకల్పంతో పెరుమాళ్ళ జీవానంద రెడ్డి వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థని నిర్మించారన్నారు. ఇందులో ఎక్కువగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. మహిళలు



కష్టపడకూడదని వారికి ఉద్యోగం కల్పించాలని ఈ కంపెనీ ఏర్పాటు చేశారన్నారు. ఇందులో చదువు వచ్చిన వారికి చదువు రాని వారికి కూడా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతపురం లోని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి నివాసం నందు పెరుమాళ్ళ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల చేత పూజా కార్యక్రమం నిర్వహించి వేదమంత్రాలతో జీవానంద రెడ్డి ని ఆశీర్వదించారు. పీజేఆర్ అభిమానులు జీవానంద రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్, స్టాఫ్ మరియు, మహిళలు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ రహిత గ్రామం గా తీర్చిదిద్దుదాం



కూడేరు, మార్చి 24 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని పి. నారాయణపురం గ్రామంలో సోమవారం రోజున సర్పంచ్ హనుమంతు రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు స్పానిష్ కు చెందిన అరోంచా , డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్ డి కృష్ణవేణి ముఖ్య అతిథులకు హాజరయ్యారు. ఈ గ్రామ సభకు స్థానికులు తరలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరోంచా (స్పానిష్) మాట్లాడుతూ నారాయణపురం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయం నందు గ్రామ సభ నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు. అనంతరం తడి పొడి చెత్తను వేరు చేయు షెడ్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హనుమంత రెడ్డి, డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్ డి కృష్ణవేణి, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంతమ్మ గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి రథ నిర్మాణానికి విరాళాన్ని అందజేసిన శ్రీ సంగమేశ్వర స్కూల్ అధినేత



కూడేరు, మార్చి 24 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రములోనే ప్రసిద్ధి చెందిన శ్రీ సంగమేశ్వర స్వామి పురాతన రథం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన రథన్ని నిర్మించడానికి స్థానిక గ్రామ పెద్దలు సంకల్పానికి తోడుగా సోమవారం రోజున శ్రీ సంగమేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత లోకనాథ్ నూతన రథ నిర్మాణానికి 25,555/ రూపాయల విరాళాన్ని ఆలయ సన్నిధిలో అర్చకులు మహేష్ స్వామికి అందజేశారు. అనంతరం నూతన రథ నిర్మాణానికి విరాళాన్ని అందజేసిన దాతలు లోకనాథ్, అనసూయ, హేమంత్, వందన, భాస్కర్, ఉషారాణి,వారి కుటుంబ సభ్యులకు శాలవాలు కప్పి అభినందించారు. శ్రీ సంగమేశ్వర స్వామి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని ఆలయ అర్చకులు మహేష్ స్వామి ఆకాంక్షించారు. ఏప్రిల్ నెలలో జరుగు శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సమయం తక్కువ ఉన్నందున రథ నిర్మాణానికి సహాయ, సహకారాలు అందజేయు దాతలు ముందుకు వచ్చి శ్రీ సంగమేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని మనవి

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పీహెచ్సీ డాక్టర్ కృష్ణ సౌమ్య రెడ్డి



కూడేరు మార్చి 24 (అనంతప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం రోజున డాక్టర్ కృష్ణ సౌమ్య రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తో టి బి రహిత భారత్ గా నన్ను నేను అంకితం చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేయిండం జరిగినది. అదేవిదంగా కూడేరు మండలంలోని అన్నీ సచివాలయం లలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ కృష్ణ సౌమ్య రెడ్డి, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి లెక్కల పరీక్ష



కూడేరు మార్చి 24 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీపీ బాలికల పాఠశాల యందు. జరిగిన పదవ తరగతి గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పరీక్షా కేంద్రాలలో 314 మంది విద్యార్థులు గణిత పరీక్షకు హాజరు కావలసి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు, ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని నీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బందిని ఏర్పాటు పరీక్ష కేంద్రాల వద్ద కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బ్రాహ్మణ సేవా సమైక్య నూతన అడ్వైజర్ కమిటీ ఏర్పాటు



అనంతపురం, మార్చి 24 (అనంతప్రభ)
ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన సారుదులైన అడ్వైజర్ కమిటీ చైర్మన్ సత్యవాడ దుర్గాప్రసాద్ , రాష్ట్ర సమైక్య నూతన అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ , ప్రధాన కార్యదర్శి హెచ్ కె మనోహర్ కోశాధికారి పులిపాక ప్రసాద్ ఇతర కార్యవర్గ సభ్యులకు నన్ను పశ్చిమ రాయలసీమ అనంతపురం ఉమ్మడి జిల్లా కర్నూలు మరియు కడప ఉమ్మడి జిల్లాలకు రీజనల్ కో-ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమైక్య అడ్వైజరీ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## కామ్రేడ్ వి కె వెంకటరామిరెడ్డి కి ఘన నివాళి



యాడికి, మార్చి 24 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ వెంకటరామిరెడ్డి జోహార్ అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ నిత్యం నిరుపేద, బడుగు, బలహీనవర్గాలు, ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన ఉద్యమాలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, నీలూరు లక్ష్మయ్య, ఓబిరెడ్డి జూటూరు బషీర్, సామాజికవేత్త జూటూరు అబ్దుల్ రజాక్, గన్నె పురుషోత్తం, తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, గుత్తి మండల కార్యదర్శి రాందాస్, మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి దేవాలయం కి విరాళాలు..



పామిడి, మార్చి 24 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం అనుంపల్లి గ్రామం నందు గత మూడు సంవత్సరాలనుండి ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం జరుగుతుంది. అనుంపల్లి గ్రామానికి చెందిన గడ్డం సత్యనారాయణ రెడ్డి అనంతపురం పట్టణం లో నివసిస్తూ నిర్మాణ రంగం ఉన్నందున సోమవారం రోజున సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తోటి నిర్మాణ సంస్థల అధినేతలతో 25 వేల రూపాయలు విరాళం ఇప్పించడం జరిగింది.. ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలు అనంతపురం పట్టణం లో ఎస్ వి జి ఎస్ కన్స్ట్రక్షన్ ఎండి తమ్మినేని సిద్దార్థ్ చౌదరి 10,000 వేల రూపాయలు
బెల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ యజమాని రాకెట్ల రమేష్ 5,000 వేల రూపాయలు మరియు రియల్టర్ ఓబిరెడ్డి 10,000 విరాళాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అనుంపల్లి గ్రామస్తులు మాజీ సర్పంచ్ సుంకప్ప, పామిడి మండలం ఉపాధ్యక్షులు కాయల మహేష్, మాజీ చెరువు ప్రెసిడెంట్ భాస్కర్ యాదవ్, ఐటీడీపి నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల శివ పాల్గొన్నారు.

## కూడేరు మండల రైతులందరూ విశిష్ట నెంబర్ కోసం దరఖాస్తు చేసుకోండి



కూడేరు మార్చి 24 (అనంతప్రభ)
కూడేరు మండలం లోని అన్నిగ్రామాల్లో వున్న 12171 రైతులు వుండగా ఇంతవరకూ 2755 మంది రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారని ఇంకనూ 9416 మంది రైతులు తొందరగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలుపుతూ ఇప్పుడు అన్ని గామాల్లో 3 ఓటిపిలు వస్తున్నాయని,రైతు విశిష్ట నెంబర్ ను తమ తమ గ్రామ రైతు సేవా కేంద్రాల్లో తప్పని సరిగా నమోదు చేసుకోవాలని మండలవ్యవసాయాధికారి,విజయకుమార్ రైతులకు తెలిపారు. ఇప్పుడు ఈ నమోదు కార్యక్రమము జాతీయ స్థాయిలో 29 రాష్ట్రాల్లో 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో జరుగుతున్నదని, రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా ఆమలయ్యే అన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అనగా పంట నష్ట పరిహారం, పంటల బీమా, సబ్సిడీ విత్తన పంపిణీ, ఎరువుల పంపిణీ, మరియు వ్యవసాయ యంత్రపరికరాల పంపిణీ మొదలగుఅన్ని కార్య క్రమాల్లో ఈ రైతు విశిష్ట నెంబర్ ద్వారానే ప్రజలకు సమాచారం అందుతుందని తెలియజేశారు, కావున కూడేరు మండలం లోని 12 రైతు సేవా కేంద్ర పరిధిలోని రైతులందరూ ఈ నమోదును త్వరగా పూర్తి చేసుకోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి విజయకుమార్,,ఏ ఈ ఓ శైలజ రైతులను కోరారు.

## రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం
## అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి



శింగనమల, మార్చి 24 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నీర్జాంపల్లి గ్రామానికి చెందిన వెంగప్ప, లక్ష్మీనారాయణ రైతులు కొతకొచ్చిన పంట అకాల వర్షానికి నెలపాలవడంతో నిన్నటి రోజు మనస్తాపం గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం తెలిసిందే....
విషయం తెలుసుకున్న ఆలూరు సాంబ శివారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులను పరామర్శించారు.


మీడియాతో మాట్లాడుతూ.

గత వైసిపి పాలనలో రైతులను ప్రభుత్వం ఆదుకుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కనీసం రైతులను పట్టించుకున్న పాపాన లేదు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతులు లక్షలు పెట్టుబడితో 20 ఎకరాల్లో పంట వేస్తే అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేలమట్టం కావడంతో ఆవేదనతో ఆత్మహత్యాయత్నం చేసుకుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు సచివాలయాల్లో ఆర్బికేలను ఏర్పాటు చేసి రైతన్నలకు కష్టాలు వస్తే వెంటనే అధికారులు వెళ్లి ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి పదిరోజుల వ్యవధిలోనే పంట నష్టం పరిహారం అందించాం.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతన్నల కష్టాలను తీర్చకుండా గాలికి వదిలేసింది. రైతులకు భరోసా ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందింది. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మాటలు చెప్పకుండా వారికి జరిగిన పంట నష్టానికి వారం రోజుల్లో పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇప్పుడు ఆదుకుంటే రాబోయే రోజుల్లో రైతన్నలు ఇలాంటి ఆత్మహత్యాయత్నాలకు పాల్పడకుండా ఉంటారు

## ధైర్యంగా ఉండండి ..అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుంది
## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మార్చి 24 (అనంత ప్రభ)
యల్లనూరు మండలం నీర్జాంపల్లి, దంతలపల్లీ మరియు ఇతర గ్రామంలో ఈదురుగాలులు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి పంట పొలాలును బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మరియు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. అలాగే గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న మరియు అరటి పంటలను పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాలు కు నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. హెక్టారుకు రూ.35,000 మేర సబ్సిడీ అందజేయడంతో పాటు సమీకృత ఉద్యానవన పంటల ప్రోత్సాహం కింద మొక్కలు తిరిగి వేసుకునేందుకు అదనంగా హెక్టారుకు రూ.75 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇన్సూరెన్స్ ఉంటే వారికి అదనంగా చెల్లింపులు ఉంటాయని తెలిపారు.

పంట నష్టం జరిగి 24 గంటల్లోపే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు కచ్చితంగా నష్టపరిహారం అందిస్తామని ప్రకటించినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పంట నష్టం గురించి అంచనాలు వేయాలని టేలికాన్ప-రెన్సు ద్వారా మంత్రి అచ్చెన్నాయుడు అధికారులు ను ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కూడా నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, నష్టపోయిన ప్రతీ రైతుకు కచ్చితంగా నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## నూతన రథం నిర్మాణనికి 1,25,216 రూ లు విరాళం అందించిన తోపుదుర్తి బ్రదర్స్



అనంతపురం, మార్చి 24 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణం కొరకు తోపుదర్తి బ్రదర్స్ వారి కుటుంబ సభ్యులు, క్రీస్తుశేషులు స్వర్గీయ తోపుదుర్తి నారాయణమ్మ, భర్త తోపుదుర్తి అక్కలప్ప, వీరి కుమారులైన తోపుదుర్తి శంకరప్ప, తోపుదుర్తి రామచంద్రప్ప వీరి కుటుంబ సభ్యులు సోమవారం నూతన రథం నిర్వాహకులకు 75 వేల 516 రూపాయలు రథం నిర్మాణము కొరకు విరాళం అందజేశారు, గత కొద్ది రోజుల ముందుగా ఎంపీటీసీ తోపుదుర్తి వెంకటలక్ష్మి, భర్త తోపుదుర్తి రామాంజనేయులు 50వేల 116 రూపాయలు విరాళం అందజేశారు, ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతులను ఆలయ అర్చకుడు మహేష్ స్వామి కార్యనిర్వాహకులు విరాళాలు అందజేసిన దాతలను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో నూతన రథం కార్యనిర్వాహకులు కుమ్మర ఓబలప్ప, అంకె సంగప్ప, ఎడమల ఈశ్వరయ్య, కుమ్మర వెంకట రాముడు, మల్లికార్జున, చిన్న వీరప్ప, దాసరి శ్రీరాములు, అంకె రమేష్, హెూటల్ రాము తదితర భక్తాదులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు.

## బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



%రాప్తాడు, మార్చి 24 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండలం సిండికేట్ నగర్ గ్రామానికి చెందిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుజారి రాము గారు "కాలు కి దెబ్బ తగలడంతో చికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు%౩ %విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గం సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు. పూజారి రాము గారి నివాసానికి వెళ్లియోగ క్షేమాలు తెలుసుకొని పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## రూ. 1.78/లు గవిమఠం హుండీ ఆదాయం



ఉరవకొండ, మార్చి 24 (అనంత ప్రభ)
గవి మఠం హుండీ ఆదాయం సోమవారం లెక్కించారు)హుండీ మె-ంత్తము రూ. 1,78, 175,50గ్రాములు వెండి వచ్చినది. ఈ కార్యక్రమ%శీ%లో శ్రీ) గవిమఠం ఉత్తరాధికారి, పర్యవేక్షణ అధికారి విజయ్ కుమార్ (కా ర్యానిర్వహణ అధికారి ఉండబండ వీరభ(ధస్వామి దేవస్థానం పాల్తురు) పోలీసు శాఖవారు, భక్తాదులు, గవిమఠం కార్యాలయ సిబ్బంది,గోపి, నారాయణ స్వామి, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు జై భీమ్ యూత్ ల్యాండ్ ఫిర్యాదు



ఆదోని, మార్చి 24 (అనంత ప్రభ)
ఆదోని మండలం కపటి గ్రామం గత 15 సంవత్సరాల నుండి ఒక చిన్న బోర్డు మీద అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి జరుపుకున్నము కపటి గ్రామ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన యూత్ నిర్ణయించుకున్నది మాకు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి మాకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని గత వారం క్రితం ఎమ్మార్వో సార్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది స్పందన లేకపోవడంతో సోమవారం అనగా మార్చ్ 24 న సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి ప్రభుత్వ ల్యాండ్ కేటాయించాలని కపటి గ్రామ యు-ువకులు విద్యార్థులు పాల్గొన్నారు ఆదోని మండల జై భీమ్ లీడర్స్ నాగరాజ్ గారు, ప్రణయ్, విజయ్, ఉదయ్, ఇమ్మానియేల్, మార్కు, కైపాల్, సురేష్, సుగిడి రాజేంద్ర, పాల్గొన్నారు

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో 26న ఉరవకొండలో ఉచిత వైద్య శిబిరం

ఉరవకొండ, మార్చి 24 (అనంత ప్రభ)
సిపిఐ పార్టీ అనుబంధ యువజన సంఘం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన ఉరవకొండలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి. నవీన్ బాబు, కోశాధికారి వేణుగోపాల్ తెలిపారు. సోమవారం వారు ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 94వ వర్ధంతి పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సౌజన్యంతో స్థానిక గవి మఠం ఆవరణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గుండె మరియు తదితర వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విలేకరులు సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు శివశంకర్, నాని,అశోక్, ఉలిగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వేలం పాటలలో ఉద్రిక్తత



ఉరవకొండ, మార్చి 24 (అనంత ప్రభ)
ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదాయ వనరులకు సంబంధించి సోమవారం షీల్డ్ టెండర్లు దాఖలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అనేకమంది షీల్డ్ టెండర్లు వేలం దాఖలు చేశారు. అయితే మధ్యాహ్నం మూడు గంటలకు ఫీల్డ్ టెండర్లు ఓపెన్ చేయాల్సిన సమయంలో కొంతమంది రెండు గంటల వరకే సమయం ఇవ్వడం వల్ల తాము టెండర్లు వే-యలేక పోయామని మాకు మరింత గడువు ఇవ్వాలని గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ తో వాగ్వాదానికి దిగారు. షీల్డ్ టెండర్లు దాఖలు చేసిన వారు మాత్రం టైం ప్రకారం దాకులైన షీల్డ్ టెండర్లు ఓపెన్ చెయ్యాలని కార్యదర్శి తో వాగ్వాదానికి దిగారు. దీంతో పంచాయతీ కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది పోలీసులు, ఈఓ ఆర్డి, కార్యదర్శి ఇరు వర్గాలకు నచ్చచెప్పినప్పటికీ వారు వినకపోవడంతో కార్యదర్శి గౌస్ సాహెబ్ వేలం పాటలో పాల్గొనేందుకు మరి కొంతమందికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో షీల్డ్ టెండర్లు వేలం ఓపెన్ చేసే కార్యక్రమాన్ని 26వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. టెండర్లు ఓపెన్ చేసి తీరాలని మరొక వర్గం కార్యదర్శి తో ఘర్షణ కు దిగారు. పోలీసులు ఇరు వర్గాల వారికి నచ్చజెప్పి పంపించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ మాట్లాడుతూ గతంలో పంచాయతీ టెండర్లు వేలంలో ఎప్పుడు కూడా ఇలాంటి సంఘటన జరగలేదని వేలంపాటలను వాయిదా వేయడం సరైనది కాదన్నారు.

## ఆర్డిటి ఆసుపత్రి ముందు వాహన పార్కింగ్కు స్థలం కేటాయించండి...



కళ్యాణదుర్గం, మార్చి 24 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డిటి ఆసుపత్రి ముందు బాగాన వాహన పార్కింగ్ కు స్థలం కేటాయించండని ఎమ్మార్పీఎస్ నాయకులు దురద కుంట తిమ్మరాజు ఇతర నాయకులు కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబుకు వినతి పత్రం ఇచ్చారు సోమవారం ఆర్డీఓ కార్యాలయం లో జరిగే గ్రీవెన్స్ సెల్ సందర్భంగా ఆర్డీవో గారిని కలసి పట్టణంలోని ఆర్డిటి ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తుండడం వల్ల ప్రతిరోజు వందల మందితో నిత్యం కిటకిటలా డుతుంటుందని వచ్చి పోయే రోగులు వారి కుటుంబీకులు ఆసుపత్రికి వస్తుండడం వచ్చిపోయే వాహనదారులతోఆ ప్రాంతంలోఇ కట్లకు గురవుతున్నారనిఆసుపత్రి ముందు బళ్ళారి రాయదుర్గం ప్రధాన రహదారి కావడంతో నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు అటువంటి తరుణంలో ఆసుపత్రికి వచ్చే వాహనదారులు పార్కింగ్కు స్థలం లేక ఆసుపత్రి ముందు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపడంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగేదే కాకుండా చాలా సందర్భాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నాయని అందువల్ల తమరు ఒకసారి ఆర్డిటి ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి ముందు భాగం ప్రహరీ గోడ ప్రక్కన ఆర్ అండ్ బి స్థలం ఉండడం అక్కడ వాహనాల పార్కింగ్ కు అనవుగా ఉంటుందని అందువల్ల సంబంధిత అధికారులకు పార్కింగ్కు కేటాయించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్ డి ఓ గారికి వినతి పత్రం అందించి పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం ఇన్చార్జి దురద కుంట తిమ్మరాజు జిల్లా ఉపాధ్యక్షులు మారెన్న ఆయా మండలాల నాయకులు నాగరాజు అనుపల్లి రామన్న మైలారి తిప్పేస్వామి ఎర్రి స్వామి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు









## ఆశ్చర్యపరుస్తున్న హైదరాబాదీ ఇడ్లీ



స్విగ్గీ ఆర్డర్లలో ఇడ్లీయే రాజానండి బాబూ.. అల్పాహారాల్లో ఇడ్లీకి ఉన్న క్రేజ్ అలాంటిదండి మరి..!

ఎందుకటే గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్లను ఆ సంస్థ పంపిణీ చేసింది. అల్పాహార ప్రియుల్లో ఆ ఇడ్లీకి ఉన్న క్రేజ్ ఎంతో తన నివేదికలో వివరించింది. అంతేకాదు.. ఈ సిగ్గీ ద్వారానే హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి అరుదైన రికార్డు సొంత చేసుకున్నాడు. ఆ విశేషాలంటో చదివేద్దామా?

ఇడ్లీ.. ఇడ్లీ.. ఇడ్లీ.. అవును! ఇడ్లీకి ఉన్న క్రేజే వేరు. పూర్వకాలం నుంచి అల్పాహారంగా దీనినే తీసుకుంటున్నారు. ఇడ్లీ లేని హెూటలూ ఉండదు. బెంగళూరు వాసులు రవ్వ ఇడ్లీలు, చెన్నై వాసులు నెయ్యి, పొడి ఇడ్లీలు ఇష్టపడితే.. హైదరాబాద్ వాసులు కారం పొడి, నెయ్యి, చట్నీలతో కూడిన ఇడ్లీలు ఇష్టపడతారు. అందుకే ఈ ఇడ్లీలకు ఎక్కడైనా డిమాండ్ ఉంటుంది. వీటి ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ద్వారా గత ఏడాది కాలంగా రూ.ఆరు లక్షలను కేవలం ఇడ్లీల కోసమే ఖర్చు చేశాడంట. ఇడ్లీలంటే తనకు ఎంత ఇష్టమో ఈ రికార్డు ద్వారా నిరూపించాడు. తన కోసమే కాదు.. తన కుటుంబసభ్యులు, స్నేహితుల కోసం ఏడాది మొత్తంలో 8428 ప్లేట్ల ఇడ్లీలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు.. తాను ఎక్కడికి వెళితే అక్కడ స్విగ్గీలో ఆర్డర్ ఇచ్చేయడం ఈయనకు అలవాటు.

ప్రపంచ ఇడ్లీ దినోత్సవం నాడు ఇడ్లీ ఆర్డర్లపై నిర్వహించిన అధ్యయన నివేదికను స్విగ్గీ సంస్థ విడుదల చేసింది. మరోవైపు ఈ సంస్థ గత ఏడాదికాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్ల ఇడ్లీలను పంపిణీ చేసినట్టు తెలిపింది. ఆ నివేదిక ప్రకారం ఎక్కువ ఇడ్లీలను ఆర్డర్ చేసిన నగరాల్లో బెంగళూరు, హైదరాబాద్, చెన్నై మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు తెలిపింది.

కోల్‌కతా, కొచ్చి, ముంబై, కోయంబత్తూరు, పుణే, వైజాగ్, ఢిల్లీ నగరాలు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది స్థానాల్లో ఉన్నాయి. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోయంబత్తూరు, ముంబై వాసులు డిన్నర్‌గా కూడా ఇడ్లీని ఎక్కువ ఇష్టపడుతున్నట్టు స్విగ్గీ తన సర్వేలో వెల్లడించింది.

చాలా మంది రాత్రి పూట టిఫిన్‌చేసే వాళ్లు కూడా ఇడ్లీపైనే మక్కువ చూపిస్తున్నట్టు ఫుడ్ డెలవరీ సంస్థ స్విగ్గీ పేర్కొంది. అయితే అల్పాహార ఆర్డర్స్‌లో మసాలా దోశ మాత్రం ఫస్ట్ ప్లేస్‌లో ఉంటే, ఇడ్లీ దానిని అనుసరిస్తోంది.

## మామిడిపండుతో టేస్టీ అండ్ సింపుల్ రెసిపీలు

సీజనల్ ఫ్రూట్ మామిడిపండు. వేసవిలో మాత్రమే దొరికే ఈ పండును కచ్చితంగా తినమని చెబుతారు పోషకాహార నిపుణులు. విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యుట్రియెంట్లు అధికంగా ఉంటాయి. ఇది తినడం వల్ల మన శరీరం ఇనుమును సులువుగా శోషించుకుంటుంది. జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థకు మామిడిపండు ఎంతో అవసరం. అలాగే బరువు తగ్గించే డైట్ లో కూడా ఇది ఒక భాగం. వీటిని తింటూ బరువును సులువుగా తగ్గొచ్చు. వైద్యులు కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తింటూ బరువు తగ్గమని సూచిస్తారు. మామిడి పండుతో సింపుల్‌గా చేసుకునే రెసిపీలు ఇవిగో. వీటిని పెద్దగా వండాల్సిన అవసరం లేదు.

మామిడిపండు ఓట్స్ స్మూతీ
ఓట్స్ - రెండు స్పూన్లు
మామిడిపండు - ఒకటి
చియా సీడ్స్ - ఒక స్పూన్
నీళ్లు - ఒక గ్లాసు

తయారీ ఇలా
1. స్టవ్ మీద కళాయిని పెట్టి అందులో ఒక గ్లాసు నీరు వేయాలి.
2. ఆ నీళ్లలో ఓట్స్, చియా సీడ్స్ వేసి ఉడికించాలి అవి మెత్తగా అయ్యాక చల్లారనివ్వాలి.
3. ఈ మొత్తం మిశ్రమాన్ని బ్లెండర్లో వేసి జ్యూస్ లా చేసుకోవాలి. 4. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసులో వేసి పైన మామిడి పండు ముక్కలను వేసుకోవాలి. మామిడి పండు ఓట్స్ స్మూతీ రెడీ అయినట్టే.

కొబ్బరితో మామిడిపండు ఓట్ మిల్
లేత కొబ్బరి - 50 గ్రాములు
కొబ్బరి పాలు - అర గ్లాసు
ఓట్స్ - అర కప్పు
మామిడిపండు ముక్కలు - అరకప్పు
డ్రై ఫ్రూట్స్ తరుగు - గుప్పెడు
తేనె - ఒక స్పూను
యాలకుల పొడి - చిటికెడు

1. ఒక గిన్నెలో పైన చెప్పిన అన్ని పదార్థాలను వేసి బాగా కలిపి రాత్రంతా ఉంచాలి.
2. గిన్నెపై మూత పెట్టడం మర్చిపోవద్దుచ లేదా ఫ్రిడ్జ్ లో పెట్టినా మంచిదే.
3. ఉదయం లేచాక వాటిని అల్పాహారంగా తింటే ఆరోగ్యానికి మంచిది. రుచి కూడా అదిరిపోతుంది.

మామిడి సలాడ్
వర్జిన్ ఆలివ్ ఆయిల్ - ఒక స్పూను
పాలకూర - గుప్పెడు
మామిడిపండు - ఒకటి
తేనె - ఒక స్పూను
మిరియాల పొడి- చిటికెడు

1. పాలకూర ఆకులను బాగా కడిగి సన్నగా తురుముకోవాలి.
2. మామిడిపండును కూడా సన్నగా తరగాలి.
3. సలాడ్ చేయడానికి ఒక గిన్నెను తీసుకొని అందులో ఆలివ్ ఆయిల్ వేసి గిన్నె కింద అడుగుభాగానికి బాగా పట్టించాలి.



4. ఆ గిన్నెలో పాలకూర తరుగును, మామిడిపండు తరుగును వేయాలి.
5. వాటిని బాగా కలపాలి. తేనే, పెప్పర్ కూడా చల్లి బాగా కలుపుకోవాలి.
6. ఆలివ్ ఆయిల్‌ను పైన చల్లుకొని సలాడ్ తినాలి.
ఈ మామిడి సలాడ్ కంటికి, చర్మానికి, మెదడుకు, కాలేయ పనితీరుకు మేలు చేస్తుంది.

## దగ్గుతో బాధపడుతుంటే కేవలం 10 నిమిషాల్లో ఇలా సిరప్‌ను ఇంట్లోనే తయారు చేసుకోండి

వాతావరణంతో పాటు వచ్చే రోగాల్లో ముఖ్యమైనవి జలుబు, దగ్గు, జ్వరం, అలెర్జీలు. వీటిలో అతి సాధారణంగా జలుబు, దగ్గు ఎక్కువ మందిని ప్రభావితం చేస్తాయి. మార్కెట్లో దొరికిన దగ్గు సిరప్‌లనే ఎక్కువ మంది వినియోగిస్తారు. అయితే పూర్వం ఈ దగ్గు సిరప్‌లు ఏవి ఉండేవి కాదు. వారు ఇంట్లోనే దగ్గుకు ఔషధాన్ని తయారు చేసుకొని తాగేవారు. కేవలం కొన్ని నిమిషాల్లోనే ఇది తయారైపోతుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్టులూ ఉండవు. కాబట్టి సహజ పద్ధతిలో మీరు కూడా ఇంట్లోనే ఇలా దగ్గు సిరప్ తయారు చేసుకొని తాగితే మంచిది.



ఇంట్లోనే దగ్గు ఔషధం తయారీకి ఐదు పదార్థాలు కావాలి. తేనే, మిరియాలు, తులసి, అల్లం, నిమ్మకాయ వంటి వాటితో ఈ ఔషధాన్ని తయారు చేస్తారు. వీటన్నింటిలో కూడా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పిని, మంటను నయం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి. చల్లని వాతావరణంలో వచ్చే వ్యాధులతో పోరాడుతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

తయారీ ఇలా..

ఈ దగ్గు సిరప్ తయారు చేయడానికి ముందుగా కళాయిని స్టవ్ మీద పెట్టండి. ఆ కళాయిలో ఒక కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల అల్లం తరుగు, తరిగిన నిమ్మకాయ ముక్కలను వేయండి. మిశ్రమం సగానికి తగ్గేవరకు చిన్న మంట మీద మరిగించండి. తరువాత అర స్పూను మిరియాల పొడిని జోడించండి. అందులోనే నాలుగు తులసి ఆకులు వేసి మరిగించండి. తర్వాత స్టవ్ కట్టేయండి. గోర-ువెచ్చగా మారాక ఒక స్పూను తేనెను అందులో కలపండి. ఆ మిశ్రమాన్ని ఒక సీసాలో వేసి

AP 4PG 25 03 2025 TUESDAY qxp_Layout 1 25-03-2025 05:45 AM Page 4



# అప్పుడు కొడుకు.. ఇపుడు నాన్నతో.. పూజా హెగ్డే రొమాన్స్



గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్స్ లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫ్యామిలీ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు.

ఎలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డబుల్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవడంతో పూజ హెగ్డే పై గోల్డెన్ లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

అయితే పూజా హెగ్డే హీరోయిన్ గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్ గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు.

ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగ చైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా తర్వాత అఖిల్ తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్ గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్సమెంట్ ని అందించారు.

అయితే ఇందులో ఈమె రజినీతో రొమాన్స్ చేస్తారు అని అనుకున్నారు కానీ ఇది రజినీకాంత్ తో కాదు కింగ్ నాగార్జున సరసన ఆమె కనిపిస్తుంది అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇలా పూజా హెగ్డే అటు కొడుకులు నాగ చైతన్య, అఖిల్ తో పాటుగా ఇపుడు వాళ్ళ నాన్న నాగార్జునతో కూడా రొమాన్స్ చేయనుంది అని చెప్పాలి. కాగా లాస్ట్ టైం అయితే మెగా కుటుంబంపు హీరోస్ లో రామ్ చరణ్, అల్లు అర్జున్ తో నటించిన యంగ్ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, తమన్నాలు మెగాస్టార్ చిరంజీవి సరసన నటించారు. ఇపుడు మళ్ళీ పూజా హెగ్డే నుంచి ఈ ఫీట్ కనిపిస్తుంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# యువ హీరోయిన్ బంగారం స్మగ్లింగ్.. ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు





సినీ ఇండస్ట్రీలో యంగ్ బ్యూటీలు తమ కెరీర్ ను ఎలా చక్కదిద్దుకోవాలని ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. అసలే ఇండస్ట్రీలో హిట్ పడకపోతే హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందే. దాని కోసం హీరోయిన్లు ఎంతో క్రమశిక్షణగా, ఫుల్ ఫోకస్ తో అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఎంత సమయం పడినా పక్కదార్లు మాత్రం తొక్కబోరు. కానీ తాజాగా మాత్రం ఓ హీరోయిన్ ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు అక్రమ రావాణాకు పాల్పడింది. గుర్తించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమెపై సాక్ష్యాధారాలతో కేసు కూడా నమోదు చేశారు. ఇప్పుడామె వార్త ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచనలంగా మారింది.

కన్నడ నటి రన్యా రావు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు. కానీ కన్నడిగులకు మాత్రం ఈ ముద్దుగుమ్మ సుపరిచతమే. కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ సరసన 'మానిక్య' అనే చిత్రంలో నటించింది. ఈ మూవీ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'మిర్చి'కి రీమేక్ గా తెరకెక్కింది. కన్నడలోనూ సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది.

అలాగే రన్యా రావుకు కూడా నటిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత 'వాగ్', 'పటాకి' వంటి చాత్రల్లో మెరిసింది. ప్రస్తుతం కొన్నాళ్లుగా ఇండస్ట్రీకి మాత్రం దూరంగా ఉంటోంది ముద్దుగుమ్మ. దాదాపు ఎనిమిదేళ్లుగా ఎలాంటి ఆఫర్లు రావడం లేదు.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉండే రన్యా రావు తాజాగా మాత్రం పోలీసులకు పట్టుబడి షాక్ ఇచ్చింది. ఏకంగా దొంగ రవాణా చేస్తూ ఎయిర్ పోర్ట్ లో పబ్లిక్ గా పోలీసుల చేతికి చిక్కింది. తాజాగా ఆమెపై కేసు నమోదైంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. కన్నడ నటి రన్యా రావును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. 14.2 కిలోల గోల్డ్ ను దుబాయ్ నుంచి అక్రమ రవాణా చేసిందన్న ఆరోపణ మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఆమెను నిందను కన్ఫమ్ చేశారు. దాని విలువ రూ.12.56 కోట్ల పైగా ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇక రన్యా రావు ఐపీఎస్ ఆఫీసర్ రామచంద్ర రావు స్టెప్ డాటర్ కావడం గమనార్హం.

దుబాయ్ ఎమిరేట్స్ నుంచి దొంగ రవాణాకు పాల్పడిన ఆమెను సోమవారం రాత్రే అదుపులోకి తీసుకున్నామని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కోర్టులో హాజరు పర్చగా.. ఆమెకు 14 రోజుల జ్యూడిషీయల్ కస్టడీకి అనుమతించిందని తెలిపారు. ఆమె తరుచూ ఇంటర్నేషనల్ ట్రిప్స్ కు వెళ్తుండట ఎయిర్ పోర్టు సర్వేలైన్స్ లో రికార్డు అవుతూనే ఉందని, పోలీసులు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కేవలం 15 రోజుల్లోనే ఆమె నాలుగు సార్లు దుబాయ్ కి వెళ్లడంతో ఏదో చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్నదని ఆమెపై అనుమానం వ్యక్తమైందన్నారు.

ఆమె టాప్ జాకెట్ లో, దుస్తుల్లో గోల్డ్ బార్స్ ను దాచి ఉంచిందని, పోలీసులు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆమెపై 1962 యాక్ట్ కింద కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ తర్వాత రన్యా రావుపై మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. మున్ముందు మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహారాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com